నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

గురువారం 16 నవంబర్ 2023 | THURSDAY, NOVEMBER 16, 2023 | SURYAPET | పేజీలు PAGES : 12


# అభివృద్ధికి, అరాచకులకు మధ్య పోటీ

## సమైక్య పాలనలో 60 ఏండ్లకుపైగా గోస పడ్డం

**బీఆర్ఎస్ పాలనలో ప్రశాంతంగా ప్రజలు**

**ఎంతో మందికి అండగా సంక్షేమ పథకాలు**

3లో..

**కాంగ్రెస్, బీజేపీకి ఓటేస్తే కారు చీకట్లు తప్పవని జనం భయపడుతుండ్రు**

**నాన్‌స్టాప్‌గా అభివృద్ధి చేస్తున్న సీఎం కేసీఆరే మళ్లీ రావాలని ఆకాంక్షిస్తుండ్రు**

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**

**కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరికలు**



ఆత్మకూర్(ఎస్) మండలానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు, కార్యకర్తలను బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

60 ఏండ్లకు పైగా పాలించి అన్ని విధాలుగా తెలంగాణ ప్రాంతాన్ని ఆగం చేసిన అరాచకులకు, 14 ఏండ్లు పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన సీఎం కేసీఆర్ పాలనలో నిరంతరం జరుగుతున్న అభివృద్ధికి మధ్యే ఎన్నికల్లో పోటీ జరుగుతున్నదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. 2014కు ముందు ఎంతో గోస పడ్డామని, బీఆర్ఎస్ పాలనలో ప్రస్తుతం ప్రశాంతంగా జీవిస్తున్నామని, అందుకే ప్రజలంతా గులాబీ జెండాను గుండెల నిండా నింపుకొని స్వచ్ఛందంగా బీఆర్ఎస్‌లో చేరుతున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలో బుధవారం సూర్యాపేట, ఆత్మకూర్ (ఎస్) మండలాల నుంచి కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీకి చెందిన నాయకులు, కార్యకర్తలు మంత్రి సమక్షంలో పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్‌కు ఓటు వేసిన తర్వాతే ప్రజల తలరాతలు మారాయని, ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వం నుంచి లబ్ధి పొందని ఇల్లు లేదని తెలిపారు. బీఆర్ఎస్ తిరుగులేని పాలనతో విపక్షాల్లో వణుకు మొదలైందని, ఆయా పార్టీల నాయకులు దిక్కుతోచని స్థితిలో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.

*– సూర్యాపేట టౌన్, నవంబర్ 15*

# ఎన్నికల బరిలో 92 మంది

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

**జిల్లాలో 32 మంది విత్‌డ్రా**

**పోటీలో అత్యధికంగా కోదాడలో 34 మంది**

**అతి తక్కువగా తుంగతుర్తిలో 14 మంది**

**ఒక్కో ఈవీఎంలో 16 మంది అభ్యర్థులకు ఛాన్స్**

**అంతకు మించిన చోట్ల అదనపు ఈవీఎంల వినియోగం**

**ఇక మరింత హోరెత్తనున్న ప్రచారం**

**సూర్యాపేటలో పటేల్ రమేశ్‌రెడ్డి ఉపసంహరణ రచ్చరచ్చ**

10లో..

అసెంబ్లీ ఎన్నికల్లో కీలకమైన నామినేషన్ల ఘట్టం ముగిసింది. బుధవారం నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో బరిలో నిలిచిన తుది అభ్యర్థుల జాబితా వెల్లడైంది. జిల్లాలోని 4 అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్క్రూటినీ అనంతరం మిగిలిన 124 మంది అభ్యర్థుల్లో మొత్తం 32 మంది తాము పోటీ నుంచి తప్పుకొంటున్నామంటూ తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దాంతో మొత్తం 92 మంది తుది పోరుకు సిద్ధమయ్యారు. తుది జాబితా ప్రకారం కోదాడలో అత్యధికంగా 34 మంది, హుజూర్‌నగర్‌లో 24, సూర్యాపేటలో 20, అతి తక్కువగా తుంగతుర్తిలో 14 మంది పోటీలో ఉన్నారు. అభ్యర్థుల సంఖ్య ఎక్కువగా ఉంటే ఒకటి కంటే ఎక్కువ ఈవీఎంలను వినియోగించాల్సి ఉంటుంది. ఒక్కో ఈవీఎంలో 16 మంది అభ్యర్థులకే అవకాశం ఉన్న నేపథ్యంలో మూడు చోట్ల అదనపు ఈవీఎంలు తప్పవు. ఇక సూర్యాపేటలో కాంగ్రెస్ రెబల్ అభ్యర్థిగా బరిలో నిలిచిన పటేల్ రమేశ్‌రెడ్డి నామినేషన్ ఉపసంహరణ తీవ్ర గందరగోళానికి దారితీసింది. వాగ్వాదం, తోపులాటలు చోటుచేసుకున్నాయి. నేటి నుంచి ప్రచారం మరింత హోరెత్తనున్నది. ప్రచారానికి మరో 12 రోజులు మాత్రమే మిగిలి ఉంది.

*– సూర్యాపేట, నవంబర్ 15*



మోతె మండలం తుమ్మగూడెంలో బీఆర్ఎస్ కోదాడ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్‌కు ఆత్మీయ స్వాగతం

## మోతె మండలానికి కాళేశ్వరం నీళ్లు సీఎం కేసీఆర్ ఘనతే

**బీఆర్ఎస్ మ్యానిఫెస్టోతో ప్రతిపక్షాలకు మైండ్ బ్లాక్**

**కాంగ్రెస్ చేసిన గాయాలను ప్రజలు అప్పడే మరిచిపోరు**

**విపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దు**

**మీ బిడ్డగా వస్తున్నా మరోసారి ఆశీర్వదించండి**

**ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ కోదాడ అభ్యర్థి, ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్**

4లో..

## అభివృద్ధికి పట్టం కట్టండి

**కాళేశ్వరంతో తుంగతుర్తిని సస్యశ్యామలం చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దే**

8లో..

**కాంగ్రెస్ గ్యారెంటీ స్కీములను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు**

**3 గంటల కరెంటా.. 24 గంటల కరెంటా ప్రజలు తేల్చుకోవాలి**

**అర్వపల్లి మండలంలో బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ ప్రచారం**



అర్వపల్లి మండలం పడమటితండాలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ తుంగతుర్తి అభ్యర్థి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్



నేరేడుచర్ల మండలం బూరుగడ్డలో ప్రచారానికి పెద్దఎత్తున హాజరైన జనాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న బీఆర్ఎస్ హుజూర్‌నగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

## కాంగ్రెస్‌కు ఓటేస్తే కరెంట్ 3 గంటలే..

**ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దంపతులకు పదవులు తప్ప అభివృద్ధి పట్టదు**

**బీజేపీ వస్తే వ్యవసాయ మోటర్లకు మీటర్లు**

**మూసీపై లిఫ్ట్ ఏర్పాటు చేసి సాగునీరు అందిస్తా**

**అభివృద్ధిని చూసి మరోసారి ఆదరించండి**

**ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ హుజూర్‌నగర్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

2లో..